# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



**కశ్యప ఆహార, ఆశ్రయ కల్పనాపథకం**

**Kashyapa Scheme for Food & Shelter (KS-FS)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (ABC) రాష్ట్రం లోని పేద బ్రాహ్మణుల కోసం "కశ్యప ఆహార, ఆశ్రయ కల్పనా పథకం" (KS-FS) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద నిర్దిష్ట ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడిన అనాథ పిల్లలకు, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు నెలకు రూ.1,000/- చొప్పున (వృద్ధాశ్రమంలో వుంటున్న వృద్ధులైతే నెలకు రూ.3,000/- చొప్పున) చెల్లించబడుతుంది.

**ఆశయం**

అనాథ పిల్లలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులు అయిన బ్రాహ్మణులకు ఆహారం, ఆశ్రయ ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా తోడ్పాటునందించటం.

**పరిధి**

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలకు చెందిన బ్రాహ్మణులైన అనాథ పిల్లలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- దరఖాస్తుదారులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, ఆంధ్రప్రదేశ్నివాసియై వుండాలి.
- తెల్ల రేషన్ కార్డు కలిగినవారు, లేదా వార్షిక కుటుంబ ఆదాయం రూ.75,000/- లోపు వుండాలి.
- వికలాంగులు, వితంతువులు, 14 సంవత్సరాల లోపు వయస్సు గల అనాథ పిల్లలుమరియు 2016 మార్చి 1వ తేదీ నాటికి 60 సం.లుపైబడిన వయస్సు గల వృద్ధులు.
- ఇదే ప్రయోజనం కోసం మరియేఇతర ప్రభుత్వ పథకం క్రింద లబ్ది పొంది వుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో. (www.andhrabrahmin.ap.gov.in) సమర్పించాలి (ఏదైనా ఇబ్బంది వుంటే 1800 102 3579 నంబరులో సంప్రదించవచ్చు)

- దరఖాస్తుదారులు ఇంటర్నెట్ కేంద్రాలు లేక నిస్వార్థ స్వచ్ఛంద కార్యకర్తల సహాయాన్ని స్వీకరించవచ్చు.
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdfలో) అప్ లోడ్ చేయాలి :
    - దరఖాస్తుదారుని ఆధార్ కార్డు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ/ రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం లేదా తెల్లరేషన్ కార్డు
    - ఆంధ్రాబ్యాంకు లేదా SBI పొదుపు ఖాతా పాస్ పుస్తకం (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)
    - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50kb లోపు jpeg ఫార్మాట్ లో)
- ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించడానికి తుది గడువు 2016 నవంబరు 30.

**ఎంపిక ప్రక్రియ**

- దరఖాస్తుల పరిశీలన, వడబోత, అంతిమ ఎంపికను రాష్ట్రస్థాయి కమిటీ చేపడుతుంది.
- ఈ పథకం క్రింద నిర్ధారించినఆర్థిక సాయం వివరాలు ఇలా ఉన్నాయి:
    - 14 ఏళ్ళ లోపు వయస్సున్న అనాథ పిల్లలకు నెలకు రూ.1,000/-
    - వికలాంగుడైన వ్యక్తికి నెలకు రూ.1,000/-
    - వితంతువుకు నెలకు రూ.1,000/-
    - తన ఇంట్లోనే వుంటున్న 60 సం. లు పైబడినవృద్ధునికి నెలకు రూ.1,000/-
    - ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా వృద్ధాశ్రమంలో వుంటున్న 60 సం.లుపైబడిన వృద్ధులకు నెలకు రూ.3,000/-
    - ఆంధ్రప్రదేశ్ లోని ఏదైనా వృద్ధాశ్రమంలో వుంటున్న 60 సం.లుపైబడిన వృద్ధులు ప్రభుత్వ పెన్షన్ (NTR భరోసా) పొందుతూ వుంటే నెలకు రూ.2,000/-
- పైన తెలిపిన మొత్తాలను ఎంపిక చేయబడిన దరఖాస్తుదారులకు ఏప్రిల్-2016 నెల లగాయతు మార్చి-2017 వరకు ప్రతినెలకు తరువాతి నెలమొదటి వారంలో ఆన్ లైన్ లో వారి పొదుపు ఖాతాలకు క్రెడిట్ చేస్తారు.

  నవంబరు 1, 2016 నుండి నమోదు చేసుకున్నఅర్హులైన దరఖాస్తుదారులకు జనవరి 2017 నుండి (ఫిబ్రవరి మొదటి వారంలో) జమ చేయటం జరుగుతుంది.
- అర్హతలో / ఎంపిక ప్రక్రియలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వట మైనది. వారి నిర్ణయమే అంతిమం.